بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V, 18.04.2025 (Telugu)**

# 7,8 హిజ్రీ సంవత్సర యుద్ధాల నేపథ్యంలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ప్రస్తావన - పాకిస్తాన్ అహ్మదీయుల కొరకు దుఆల పిలుపు

**హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 18.04.2025 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, (సిర్రె) ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశం**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔ إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔ صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, ఫాతిహా అధ్యాయం పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు.

మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ఆధారంగా పలు ఘజ్వాలు, సరాయాలు (యుద్ధాల)ను ప్రస్తావింతును. చరిత్రలో తుర్బ వైపు జరిగిన ఒక సరయ్యా హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) ప్రస్తావన కూడా లభిస్తుంది. ఈ సరయ్యా 7వ హిజ్రీ సం॥ షాబాన్ నెలలో జరిగెను. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి)ను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హవాజిన్ తెగ వైపు తుర్బ ప్రాంతానికి ముప్పై మందితో పంపిరి. ఈ సైన్యంను పంపుటకు గల కారణమేమనగా తుర్బ ప్రజలచే ఇస్లాంకు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్న సమాచారం మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు అందెను. హజ్రత్ ఉమర్ (రజి) బయలు దేరిరి. తుర్బ ప్రజలకు సమాచారం అందగా వారు అక్కడి నుండి పారిపోయిరి. హజ్రత్ ఉమర్ (రజి) వారి ప్రాంతానికి చేరుకొనిరి. కానీ అక్కడ ఎవరు లేకుండిరి. వారి ధనం మరియు పశువులు మొదలగునవి అక్కడే ఉండెను. ఎందుకనగా వీరు దుష్టులుగా ఉండిరి. అందుకే వారు (రజి) ఆ ధనాన్ని మొత్తం వశపరచుకొని తిరిగి ప్రయాణమైరి.

ఇలాగే మరొక సరయ్యా హజ్రత్ బషీర్ బిన్ సాద్ (రజి) ప్రస్తావన లభిస్తుంది. ఫిదక్‌లో బనూ ముర్రహ్ వైపు ఈ సరయ్యా 7వ హిజ్రీ సం॥ షాబాన్ నెలలో హజ్రత్ బషీర్ బిన్ సాద్ (రజి) నాయకత్వంలో జరిగెను. ఈ సరయ్యా వివరాలు ఇట్లు గలవు. హజ్రత్ బషీర్ బిన్ సాద్ (రజి) ను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముప్పై మంది అనుచరులతో ఫిదక్ బిన్ ముర్రహ్ వైపు పంపిరి. ప్రజలు ఇస్లాంకు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నారని సమాచారం అందినప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ సైన్యములను యుద్ధం కొరకు పంపేవారు. మొత్తమ్మీద అనుచరులు (రజి) బయలు దేరిరి. మేకల కాపరులను కలిసి, వారితో బనూ ముర్రహ్ గురించి అడిగిరి. బనూ ముర్రహ్ ప్రజలు తమ లోయలో ఉన్నారు, వారింకా తమ చెలిమ వద్దకు రాలేదని చెప్పిరి. అనుచరులు వారి మేకలను, గొర్రెలను తమ వెంట తీసుకొని మదీనాకు తిరుగు పయనమైరి. బనూ ముర్రహ్ ప్రకటనకర్త మొత్తుకొని, ఈ సంఘటన గురించి సమాచారం అందించెను. అప్పుడు బనూ ముర్రహ్ ప్రజలు తిరిగి వచ్చి ముస్లింలపై పెద్ద సైన్యం తీసుకొని దాడి చేసిరి. రాత్రంతా ముస్లింలు బాణాలు విసురుతుండిరి, చివరికి అనుచరుల బాణాలు ముగిసిపోయినవి. ఉదయం కాగానే ముస్లింలపై బనూ ముర్రహ్ మరల దాడి చేసి, హజ్రత్ బషీర్ (రజి) అనుచరులను హతమార్చి షహీద్ చేసిరి. వారు (రజి) వారితో తీవ్రంగా

యుద్ధం చేస్తుండిరి. తుదకు వారు గాయపడి క్రింద పడిపోయిరి. వారి కాలికి గాయమయ్యెను, వారు మృతి చెందారని భావించబడెను. కానీ వారు ప్రాణాలతో ఉండిరి. అనంతరం బనూముర్రహ్ ప్రజలు తమ మేకలు, గొర్రెలను తీసుకొని తిరిగి వెళ్ళిపోయిరి.

ఇలాగే మీఫిఅ వైపు జరిగిన సరయ్యా హజ్రత్ ఘాలిబ్ బిన్ అబ్దుల్లాహ్ లైసీ (రజి) ప్రస్తావన గలదు. ఈ సరయ్యా 7వ హిజ్రీ సం॥ రమజాన్ నెలలో జరిగెను. ఇబ్నె సాద్ ఇట్లు వ్రాసెను. వారిని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బనూ అవాల్, బనూ అబ్దె బిన్ సాలబ వైపు పంపిరి. వారు మీఫిఅలో ఉండిరి. ముస్లింలకు వ్యతిరేకంగా ప్రతికూల ప్రచారం చేస్తూ ప్రజలను ప్రోగు చేయడం మొదలు పెట్టిరి. తద్వారా అహ్జాబ్ అరబ్ లాంటి మరొక యుద్ధం చేయాలని భావించిరి. వారిని 130 మంది అనుచరులతో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పంపిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్వతంత్రత కల్పించిన బానిస హజ్రత్ యసార్ (రజి) వారికి గైడ్ (మార్గదర్శకుని)గా ఉండిరి. ముస్లింలు మూకమ్మడిగా వారిపై దాడి చేసి, వారి జానాభాల మధ్యకు చేరుకొనిరి. వారిలోని పోటీకి వచ్చిన ప్రతి వ్యక్తిని హత్య చేసి, శత్రువుల ధనం, మేకలను, గొర్రెలను మదీనా తీసుకొని వచ్చిరి. కాని ఎవరిని బంధించలేదు.

ఇబ్నె సాద్ ఇట్లు వ్రాసెను. ఇదే సరయ్యాలో హజ్రత్ ఉసామా బిన్ జైద్ (రజి) లాఇలాహ ఇల్లల్లాహ్ చదివిన వ్యక్తి మిర్దాస్ బిన్ నహీక్ ను హత్య చేసెను. హజ్రత్ ఉసామా బిన్ జైద్ (రజి) కథనం ఆధారంగా ఈ సంఘటన వివరాలు బుఖారిలో ఇట్లు గలవు. ఈ వార్త మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియగా వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అతడు లాఇలాహ ఇల్లల్లాహ్ చదివిన తర్వాత కూడా నువ్వు అతణ్ణి హత్య చేశావా. అతడు తనను రక్షించుకొంటుండెనని నేను అన్నాను. కాని వారు సల్లల్లాహు అలైహి వసల్లం వరుసగా అదే మాటను పలుకుతుండిరి. చివరికి ఆ రోజు కంటే ముందు నేను ముస్లిం కాకుంటే బాగుండెనని నేను ఆశించితిని. ఈ కథనాన్ని ముస్లిం ఇట్లు పొందుపర్చెను. అతడు దీనిని హృదయపూర్వకంగా పలికినాడా లేదా అని తెలుసుకొనుటకు నువ్వు అతని గుండెను చీల్చి చూడకపోయావా!

హుజూరె అన్వర్ ఇట్లనిరి. కానీ నేటి మౌల్వీలు అహ్మదీయుల గుండెను తాము చీల్చిచూశామని, అందుకే అహ్మదీయులను షహీద్ చేయుట, వారిని హింసించుట భావ్యమని భావిస్తున్నారు. అల్లాహ్ తఆలా వారిని త్వరగా శిక్షించుగాక!

ఒక కథనంలో ఇట్లు గలదు. మిర్దాస్ హతుని కుటుంబ సభ్యులకు నష్టపరిహారం ఇవ్వాలని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. అతని ధనం వారికి తిరిగి పంపించిరి. హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఈ సంఘటనను ఇట్లు ప్రస్తావించారు. ఈ యుద్ధం గురించి వార్తనందించుటకు ఒక గ్రామీణ వ్యక్తి మదీనాకు చేరుకున్నప్పుడు యుద్ధం గురించి వివరాలన్ని తెలుపుతు అతడు ఈ సంఘటన గురించి కూడ ప్రస్తావించెను. అప్పుడు వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఉసామాను పిలిపించి ఇట్లడిగిరి. నువ్వు ఆ వ్యక్తిని హత్య చేశావా? అవునని వారు సమాధానమిచ్చిరి. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ప్రళయ దినాన లాఇలాహ ఇల్లల్లాహ్ నీకు విరుద్ధంగా సాక్ష్యమిచ్చినప్పుడు నువ్వు ఏమి చేస్తావు?

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ప్రస్తుతం పాకిస్తాన్‌లో ఉన్న ఈ మౌల్వీలు మరియు వీరి శిష్యులు స్వర్గంలో ప్రవేశించు మాటలు మాట్లాడుతారు. అనగా అహ్మదీయులను హత్య చేసినవారు స్వర్గంలో ప్రవేశిస్తారు. ఈ పనుల వలన వారు అల్లాహ్ తఆలా శిక్షకు అర్హులవుతున్నారని వారికి తెలియదు. ఎన్నటికైనా వారు అల్లాహ్ తఆలా శిక్షకు గురవుతారు.

యెమెన్, జబ్బార్ వైపు జరిగిన మరొక సరయ్యా హజ్రత్ బషీర్ బిన్ సాద్ ప్రస్తావన లభిస్తుంది.

ఈ సరయ్య 7వ హి|జ్రీ సం|| షవ్వాల్ నెలలో సంభవించెను. ఘత్ఫాన్ వారి ఒక పక్షం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు వ్యతిరేకంగా గుమికూడుతున్నదని వారి సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలిసెను. వారి సల్లల్లాహు అలైహి వసల్లంకు వ్యతిరేకంగా సహకరిస్తానని ఉఐనా బిన్ హిస్న్ వాగ్దానం చేసెను. హజ్రత్ అబూబక్ర్ (రజి), హజ్రత్ ఉమర్ (రజి) సలహాతో వారి సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ బషీర్ బిన్ సాద్ (రజి)ను మూడు వందల మంది అనుచరులతో పంపిరి. వీరు జబ్బార్ ప్రాంతానికి చేరుకున్నప్పుడు ఘత్ఫానీ ప్రజలు ఈ వార్త విని తమ ధనం, పశువులను విడిచి పెట్టి తమ పట్టణంలోని ఎత్తైన ప్రాంతానికి పారిపోయిరి. వారిలోని ఇద్దరు వ్యక్తులు మాత్రమే పట్టుబడిరి. వారిని బంధించబడెను. మేకలు, గొర్రెలు, ఒంటెలను అనుచరులు (రజి) తమ అధీనంలోని తీసుకొని, ఖైదీలతో సహా మదీనాకు తిరిగి వచ్చిరి. ఇక్కడ ఆ ఇద్దరు ఖైదీలు ఇస్లాం స్వీకరించిరి. అనంతరం వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఇద్దరిని తమ ప్రాంతానికి తిరిగి పంపిరి.

ఉమ్రతుల్ ఖజా వివరాలు ఇట్లు ప్రస్తావించబడెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం 7వ హి|జ్రీ సం|| అనగా 629 ఫిబ్రవరిలో ఉమ్రతుల్ ఖజా కొరకు బయలు దేరిరి. గత సంవత్సరం ఇదే నెలలో మక్కా అన్యారాధకులు వారి సల్లల్లాహు అలైహి వసల్లంను ఉమ్రహ్ చేసుకోనివ్వలేదు. కావున హుదైబియా ప్రాంతం నుండి వారు సల్లల్లాహు అలైహి వసల్లం తిరిగి వచ్చిరి. అందుకే ఇప్పుడు ఈ ఉమ్రహ్‌ను పూర్తి చేయుటకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బయలు దేరిరి. ఉమ్రహ్‌కు బయలు దేరిన వివరాలు ఇట్లు ప్రస్తావించబడెను. ఈ ఉమ్రహ్‌లో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వెంట రెండు వేల అనుచరులు ఉండిరి. వారి సల్లల్లాహు అలైహి వసల్లం వెంట బలిదానం కొరకు 60 ఒంటెలు ఉండెను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుల సమూహంతో కలిసి తల్బీహ్ చదువుతు హరమ్ వైపు వెళ్లిరి. బలిదానపు పశువులను జిత్తవా వైపునకు పంపిరి. వారు సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఒంటె ఖస్వాపై సవారీ చేస్తుండిరి. వారు సల్లల్లాహు అలైహి వసల్లం మస్జిదె హరామ్ చేరుకొని ఇజ్తిబా చేసుకొనిరి. అనగా కుడి భుజం మరియు చెయ్యి బయట కనిపించే విధంగా తమ చద్దరు కప్పుకొనిరి. ఈ అవిశ్వాసుల సమక్షంలో తమ శక్తిని ప్రదర్శించిన వానిని అల్లాహ్ తఆలా కరుణించుగాక! అని వారు సల్లల్లాహు అలైహి వసల్లం ప్రార్థన చేసిరి. అనంతరం వారు సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులతో కలిసి తవాఫ్ (ప్రదక్షిణ) ప్రారంభించి, మూడు సార్లు తమ భుజాలను ఊపుతూ ప్రదక్షిణ పూర్తి చేసిరి.

ఈ సందర్భంన మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో హజ్రత్ మైమూనా బిన్తె హారిస్ (రజి) వివాహ ప్రస్తావన కూడ లభిస్తుంది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాలో మూడు రోజులు విడిది చేశారు. నాలుగవ రోజు మక్కా ప్రజలు చెప్పడంతో వెంటనే వారు సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులతో కలిసి మక్కా నుండి బయటికి వచ్చిరి.

ఈ ప్రయాణంలో హజ్రత్ హంజ (రజి) కుమార్తె సంఘటన కూడ లభిస్తుంది. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా కొరకు బయలు దేరినప్పుడు హజ్రత్ హంజ (రజి) కుమార్తె వారి సల్లల్లాహు అలైహి వసల్లం వెనుక నుండి ఓ చిన్నాన! ఓ చిన్నాన! అంటూ వచ్చెను. అప్పుడు హజ్రత్ అలీ (రజి) ఆమెను అక్కున చేర్చుకొని, ఆమె చెయ్యి పట్టుకొని హజ్రత్ ఫాతిమా (రజి)తో ఇట్లనిరి. తమ చిన్నాన కుమార్తెను తీసుకో. వారు ఆమెను తమ సవారీపై కూర్చోబెట్టుకొనిరి. హజ్రత్ అలీ (రజి), హజ్రత్ జైద్ (రజి), హజ్రత్ జాఫర్ (రజి) ఆమె గురించి వివాదం ప్రారంభించిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆమె ఖాలా (తల్లి సోదరి) హక్కున తీర్పు వెల్లడిస్తు ఇట్లనిరి. ఖాలా కూడా తల్లే. హజ్రత్ అలీ (రజి) ఇట్లనిరి. హజ్రత్ హంజ (రజి) కుమార్తెను మీరు వివాహం చేసుకోరా? వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఆమె నా స్థన్య సోదరుని కుమార్తె. ఈ బంధుత్వంలో వివాహం

చేసుకోరాదు. జుల్ హజ్జ నెలలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తిరిగి మదీనాకు చేరుకొనిరి.

బనూ సులైమ్ వైపు ఒక సరయ్యా అఖ్రమ్ బిన్ అబీ ఔజా జరిగెను. ఈ సరయ్యా 7వ హిజ్రీ సం॥లో జరిగెను. యాభై మందితో అఖ్రమ్ (రజి)ను వారు సల్లల్లాహు అలైహి వసల్లం బనూ సులైమ్ వైపు పంపిరి. వీరు మదీనాకు సమీపంలో నివాసముండేవారు. బనూ సులైమ్‌ల ఒక గూఢచారి వారి (రజి) వెంట ఉండెను. ఇతడు ముందుకు వెళ్లి తమ జాతిని అప్రమత్తం చేసెను. కావున వారు ఒక పెద్ద సైన్యాన్ని సమకూర్చుకొనిరి. హజ్రత్ అఖ్రమ్ (రజి) అక్కడికి చేరుకున్నప్పుడు బనూ సులైమ్ వారిని ఎదురించుటకు సిద్ధంగా ఉండిరి. వారు (రజి) వారికి ఇస్లాం సందేశం అందించిరి. కానీ వారు నిరాకరించిరి. అనంతరం ఇరువురి తరపున కొంత సమయం వరకు బాణాలు విసురుకొనిరి. ఇంతలోనే బనూ సులైమ్ సహాయం కొరకు మరికొంత సైన్యం వచ్చెను. ముస్లింలను వారు నలు వైపుల నుండి చుట్టుముట్టిరి. ముస్లింలు తీవ్రంగా యుద్ధం చేశారు. తుదకు వారిలోని అధికులు అమరులైనారు. హజ్రత్ అఖ్రమ్ (రజి) కూడ హతులతో పాటు తీవ్రంగా గాయపడి క్రింద పడిపోయిరి. అనంతరం సఫర్ నెల ఒకటవ తేదీన మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొనిరి.

కదీద్ ప్రాంతంలో జరిగిన ఒక సరయ్యా హజ్రత్ ఘాలిబ్ బిన్ అబ్దుల్లాహ్ లైసీ ప్రస్తావన గలదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి (రజి)ను 8వ హిజ్రీ సం॥ సఫర్ నెలలో బనూలైస్ శాఖ అయిన బనూ ముల్లూహ్ వైపు పదిహేను మందితో పంపిరి. వీరు కదీద్‌లో ఉండేవారు. ఈ సరయ్యాలో ముస్లింల నినాదం అమిత్ అమిత్ (చంపండి, చంపండి) అని ఉండెను.

ఈ సరయ్యా వివరాలను సంక్షిప్తంగా ప్రస్తావించిన తర్వాత హుజూరె అన్వర్ ఇట్లనిరి. సంఘటనల ప్రస్తావన ఇంకా కొనసాగుతుంది. ఇప్పుడు పాకిస్తాన్ అహ్మదీయుల కొరకు ప్రత్యేకంగా దుఆ చేయాలని పిలుపునిస్తున్నాను. నేను చెప్పినట్లు దురూద్ వైపు చాలా శ్రద్ధ వహించండి.

سبحان اللہ و بحمدہ سبحان اللہ العظیم ۔ اللّٰھم صلّ علی محمد و آل محمد

రెండు వందల సార్లు చదవండి. ఇప్పుడు ఇటు వైపు ఎంత శ్రద్ధ చూపగలిగితే అంత మంచిది. మనం దుఆల హక్కు చెల్లిస్తు దుఆల వైపు దృష్టి సారించినచో సఫలం లభించును. అవసరమున్నంత శ్రద్ధ చూపడం లేదు. దుఆలతో మాత్రమే పని కాదని కొందరు నాకు వ్రాస్తుంటారు. ఇంకా ఏమి చేయవలెను? మన ఆయుధాలు దుఆలు మాత్రమే. దీని గురించి నేను అనేకసార్లు చెప్పాను. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం పంక్తులను ప్రవేశపెట్టాను. దుఆలతో ఏమి కాదనేది ఎంతో తప్పుడు ఆలోచన. వాస్తవానికి దుఆలే మన సఫలముల పరిష్కారం. అందరిని అల్లాహ్ తఆలా ఇందుకు అనుగ్రహించుగాక! మనం దుఆ హక్కును చెల్లింతుము గాక! దుఆలతో ఏమి కాదు, అందుకే హక్కుల చెల్లించాల్సిన అవసరం లేదనుట మనం అల్లాహ్ తఆలాతో ఫిర్యాదు చేసినట్లగును. ఇందుకు కూడ క్షమాపన యాచించవలెను. నేడు కరాచీలో ఒక సంఘటన కూడ జరిగింది. నరిసనకారులు, ఉగ్రవాదులు ఇస్లాం మాటున మన మస్జిద్ మీద దాడి చేసి, ఒక అహ్మదీనీ షహీద్ చేశారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. దీని పూర్తి వివరాలు ఇంకా లభించలేదు. వివరాలు వచ్చినప్పుడు ప్రస్తావింతును. ఇన్‌షాఅల్లాహ్, ఈ క్రూరులను అల్లాహ్ తఆలా త్వరగా శిక్షించుగాక!

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ ۔ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ اَعْمَالِنَا ۔ مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ ۔ وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ ۔ عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ ۔ يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ ۔ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ ۔